# 21-A

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 2

## పార్టు - ఎ & బి

తరగతి: 9 (గరిష్ఠ మార్కులు: 40) సమయం: 2.45 గం॥

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ – ఎ తో పాటు పార్ట్ – బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్–ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్–బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు – ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 30 పార్ట్ – ఎ

**అవగాహన ప్రతిస్పందన** 12 మార్కులు

1. ఈ కింది వాక్యాలను సంఘటన క్రమంలోకి మార్చండి. 4X1=4 మా ॥

అ) తన పవిత్ర భారతభూమిపై కాలుమోపుతున్నానని స్వామీజీ పొంగిపోయాడు.

ఆ) తండ్రి మరణంతో నరేంద్రుని జీవితం తెగిన గాలిపటమైంది.

ఇ) 'నా అమెరికా దేశ సోదర, సోదరీ మణులారా...' అని స్వామీజీ ఉపన్యాసం ప్రారంభించాడు.

ఈ) నరేన్ బాల్యంలో పరుగు పెడుతున్న గుర్రాన్ని అదుపు చేసి ఒక స్త్రీని రక్షించాడు.

ఈ కింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥

పూజకన్న నెంచ బుద్ధి నిధానంబు
మాటకన్న నెంచ మనసు దృఢము
కులముకన్న నెంచ గుణము ప్రధానంబు
విశ్వదాభిరామ వినురవేమ.

ప్రశ్నలు:

2. పూజకన్నా ముఖ్యమైనది ఏది ?

3. మాటకన్నా దృఢమైనది ఏది ?

4. విధానము, సుధానము ఇటువంటి పదాలను ప్రాస పదాలు అంటారు. పై పద్యంలో అటువంటి పదాలు ఉన్నాయి. వెతికి రాయండి.

5. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి $4 \times \frac{1}{2} = 2$ మా ॥**

మోతీలాల్ నెహ్రూ భార్య పేరు స్వరూపరాణి. మంచి సుగుణవతి. ఈ దంపతులకు 1889వ సంవత్సరం నవంబరు 14న ఒక పుత్రుడు జన్మించాడు. జవహర్ అని పేరు పెట్టారు. జవహర్ అంటే రత్నం లేక మణి అని అర్థం. ఆయనే శాంతిదూతయై, భారతరత్నమై భారతదేశానికి విలువైన సేవల్ని అందించాడు. మొదటి ప్రధానిగా దేశాన్ని అభివృద్ధిపథంలోకి నడిపించాడు.

ప్రశ్నలు:

6) మొదటి భారత ప్రధాని ఎవరు?

7) జవహర్ అంటే అర్థం ఏమిటి ?

8) నవంబరు 14ను ఏ దినంగా జరుపుకుంటాం ?

9) ఈ పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**ఈ కింది సంభాషణ చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. $4 \times \frac{1}{2} = 2$ మా ॥**

**పావురం** : అసలు అడవులు నాశనం చేయడం వల్లనే వర్షాలు కురవడం లేదు, పంటలు పండటంలేదు. ఎటు చూసినా కరవు. తిండికి, నీటికి అన్నిటికీ కరవే!

**చిలుక** : ఎక్కడ చూసినా కరవే కాదు కాలుష్యం కాలుష్యం.

**పావురం** : జనం పెరగడం వల్లనే ఈ కాలుష్యం, కరవూ అన్నీ వస్తున్నాయి. కరవు, కాలుష్యం వల్లనే రోగాలు ఎక్కువ అయ్యాయి.

**నక్క** : మనకు చేసిన ద్రోహానికి శిక్ష అనుభవిస్తున్నారు.

**పావురం** : అలా అనకూడదు. మంచిది కాదు. ప్రకృతిని, అడవులను సంరక్షించుకోవాలి. అదిఅందరి బాధ్యత.

ప్రశ్నలు:

10. వర్షాలు ఎందుకు కురవడం లేదు ?

11. కరవు రాకుండా ఉండాలంటే ఏం చెయ్యాలి ?

12. ప్రకృతిని, అడవులను ఎవరు సంరక్షించాలి?

13. పై సంభాషణ ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

వ్యక్తీకరణ - సృజనాత్మకత 18 మార్కులు

**ఈ కింది లఘు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2×2=4 మా ॥**

14. వివేకానందుని గురువైన శ్రీరామకృష్ణుల స్వభావాన్ని గురించి రాయండి.

15. 'ఈ వ్యక్తి మేధస్సూ, పాండిత్యం మనదేశంలో గొప్ప గొప్ప పండితులందరి పాండిత్యాన్ని కలిపితే వచ్చే పాండిత్యం కన్న గొప్పది' అని నరేంద్రుని గురించి ప్రొఫెసర్ జె. హెచ్.రైట్ చెప్పిన విషయాన్ని బట్టి మీరేం గ్రహించారు.

**ఈ కింది ఉపవాచక వ్యాసరూప ప్రశ్నకు జవాబు రాయండి.** **1×4=4 మా ॥**

16. వివేకానందుడు జాతికిచ్చిన సందేశాన్ని బట్టి మీరేంగ్రహించారు.

(లేదా)

నరేంద్రుని అమెరికా పర్యటన విశేషాలను సొంతమాటల్లో రాయండి.

**ఈ కింది సృజనాత్మక వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2×5=10 మా ॥**

17. ప్రపంచశాంతి ఆవశ్యకతను తెలుపుతూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

"మాతృభాషలో విద్యాబోధన ఆవశ్యకత" గురించి వ్యాసం రాయండి.

18. కలాంకు పక్షిలాగా ఆకాశంలో విహరించాలని కోరిక. ఆయన లక్ష్య సాధనలో కృతకృత్యుడయ్యాడు. అలాగే మీరు భవిష్యత్తులో బాగా చదివి ఎటువంటి ఉన్నత స్థానాన్ని పొందాలను కుంటున్నారో వివరంగా రాయండి.

(లేదా)

దోమల నివారణకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుపుతూ కరపత్రం తయారు చేయండి.

Regd.No. [ ] **21-B** Marks: [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 2

## పార్టు - బి

తరగతి: 9 (గరిష్ఠ మార్కులు: 10)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 13 | 14 - 18 | 19 - 38 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .............................................. క్రమ సంఖ్య : ..............................

**విద్యార్థులకు సూచనలు :**

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**భాషాంశాలు : (10 మార్కులు)** $20 \times \frac{1}{2} = 10$

ఈ క్రింద ప్రశ్నలకు సరియైన సమాధానాలు ఎన్నుకొని బ్రాకెట్లలో రాయండి.

19. పురాణ పఠనమునఁ గాలక్షేపము చేయుఁడు. (ఆధునిక వచన వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) పురాణ పఠనముతో కాలక్షేపంబు చేయకుమి.

బి) పురాణ పఠనంతో కాలక్షేపం చేయండి.

సి) పురాణ పఠనంబు నందును కాలక్షేపంబు చేయవచ్చు.

డి) పురాణ పఠనం కాలక్షేపంబు కారాదు.

20. మీ సభాకార్యక్రమము నంతయుఁ జెడగొట్టితిని. (ఆధునిక వచన వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) మీ సభా కార్యక్రమంబు చెడగొట్టె వాళ్ళున్నారు.

బి) మీ సభాకార్యక్రమమును నేను చెడగొట్టలేదు.

సి) మీ సభాకార్యక్రమం అంతా చెడగొట్టాను.

డి) మీ సభాకార్యక్రమము కొంత చెడగొడుతున్నాను.

21. శివునిచే తాండవం చేయబడెను. (కర్తరి వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) శివుడు ఆనందంతో తాండవం చేస్తుంటాడు.

బి) శివపార్వతులు తాండవం చేస్తుంటారు.

సి) శివుడు తాండవమును చేశాడు.

డి) శివుడు కోపంతో తాండవం చేస్తుంటాడు.

22. నేను రామాయణం చదివాను. (కర్మణి వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) నేను రామాయణాన్ని చదువుకుంటాను.

బి) రామాయణం నాచే చదువబడెను.

సి) వారిచే రామాయణం చదువబడుతున్నది.

డి) తాను రామాయణాన్ని చదువుకుంటున్నాడు.

23. "నా కాంధ్రము రాదు. నేనాంధ్రమున మాటలాడలేను." అని సభాధ్యక్షుడు అన్నాడు. (పరోక్ష కథనాన్ని గుర్తించండి) ( )

ఎ) నీకు ఆంధ్రం రాదని, నీవు ఆంధ్రంలో మాటలాడలేనని సభాధ్యక్షుడు అన్నాడు.

బి) నేను ఆంధ్రం నేర్చుకోలేదని, తాను ఆంధ్రంలో మాట్లాడుతున్నానని సభాధ్యక్షుడు అన్నాడు.

సి) తనకు ఆంధ్రం రాదని, తాను ఆంధ్రంలో మాటలాడలేనని సభాధ్యక్షుడు అన్నాడు.

డి) తనకు ఆంధ్రం రాదని, నేను ఆంగ్లంలో మాటలాడతానని సభాధ్యక్షుడు అన్నాడు.

24. తనకు ఆ లక్ష్యం సాధ్యమనే తాను నమ్మానని అబ్దుల్ కలాం అన్నాడు. (ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి) ( )

ఎ) "నాకు ఆ లక్ష్యం సాధ్యంకాదని, తాను నమ్మలేదు." అని అబ్దుల్ కలాం అన్నాడు

బి) "వాళ్ళ ఆ లక్ష్యం సాధ్యం" అని తాను నమ్మానని అబ్దుల్ కలాం అన్నాడు

సి) "నాకు ఆ లక్ష్యం సాధ్యం" అని తాను నమ్మానని అబ్దుల్ కలాం అన్నాడు

డి) "నాకు ఆ లక్ష్యం సాధ్యమనే నేను నమ్మాను." అని అబ్దుల్ కలాం అన్నాడు

25. వ్యాసరచన పోటీలో బహుమతి పొందాడు. (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) వ్యాసరచన పోటీలో బహుమతి పొందుతాడు

బి) క్విజ్ పోటీలో బహుమతి పొందాడు

సి) వ్యాసరచన పోటీలో బహుమతి పొందలేదు.

డి) వ్యాసరచన పోటికి బహుమతి పొందబోతాడు

26. 'కరుణగల వాళ్ళు దానధర్మాలు చేస్తుంటారు' (వ్యతిరేకార్థక వాక్యం గుర్తించండి) ( )

ఎ) కరుణగలవాళ్ళు దానధర్మాలు చెయ్యరు.

బి) కరుణగలవాళ్ళు దానధర్మాలు చెయ్యలేదు.

సి) కరుణగలవాళ్ళు దానధర్మాలు చేశారు.

డి) కరుణగలవాళ్ళు దానధర్మాలు చేస్తారు.

27. మా ఇంటికి వస్తే పుస్తకం ఇస్తాను. (ఏ సంశ్లిష్ట వాక్యమో గుర్తించండి) ( )

ఎ) క్త్వార్థకం బి) అప్యర్థకం

సి) శత్రర్థకం డి) చేదర్థకం

28. ఝాన్సీ పూలు తెచ్చింది. ఝాన్సీ కొబ్బరికాయ తెచ్చింది. (సంయుక్త వాక్యాన్ని గుర్తించండి)( )

ఎ) ఝాన్సీ పూలు తెచ్చింది కాబట్టి ఝాన్సీ కొబ్బరికాయ కూడా తెచ్చింది.

బి) ఝాన్సీ పూలు, కొబ్బరికాయ తెచ్చింది.

సి) ఝాన్సీ పూలు కాని కొబ్బరికాయ కాని తెచ్చింది.

డి) ఝాన్సీ పూలు తెచ్చి కొబ్బరికాయ తెచ్చింది.

29. నిషేధార్థక వాక్యాన్ని గుర్తించండి ( )

ఎ) మాట్లాడలేడు బి) మాట్లాడగలడు

సి) మాట్లాడవచ్చు డి) మాట్లాడవద్దు

30. రాఘవేంద్ర బడికి వస్తాడో, రాడో. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) ( )

ఎ) సందేహార్థకం బి) ప్రశ్నార్థకం

సి) నిశ్చయార్థకం డి) అప్యర్థకం

31. మీరు బయటకు వెళ్ళవచ్చు. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) ( )

ఎ)నిషేధార్థకం బి) అనుమత్యర్థకం

సి) శత్రర్థకం డి) ఆశ్చర్యార్థకం

32. కార్మికులు జీతాలుచాలక సమ్మెచేశారు. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) ( )

ఎ) హేత్వర్థకం బి) ప్రశ్నార్థకం

సి) సామర్థ్యార్థకం డి) సందేహార్థకం

జాతీయాలను వివరించండి.

33. గుండెలు పగిలిపోవు

34. చిలకపలుకులు

35. మనసుమండిపోవు

కింది పదాలతో సొంత వాక్యాలను రాయండి

36. జ్ఞానతృష్ణ

37. దీర్ఘవైరవృత్తి

38. ఆకాంక్ష